www.prajasakti.com

# ప్రజాశక్తి





5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం 12 మార్చి 2024

## నూతన సెక్షన్ ఆఫీస్ ప్రారంభం

**ప్రజాశక్తి-నెల్లూరు:** స్థానిక వెంకటేశ్వరపురం ప్రాంతంలో విద్యుత్ శాఖకు సంబంధించిన 12వ సెక్షన్ విభాగాన్ని ఆ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ వి.విజయన్ ప్రారంభించారు. సోమవారం ప్రారంభించిన ఈ సెక్షన్ కార్యాలయానికి అసిస్టెంట్ ఇంజినీర్ గా బి.కృష్ణవేణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో అధికారులు మాట్లాడుతూ వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా ఇక్కడ సెక్షన్ ఆఫీసును ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నూతన సెక్షన్ ఆఫీస్ పరిధిలో వెంకటేశ్వరపురం, భగత్ సింగ్ కాలనీ, జగనన్న హౌసింగ్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, టిడ్కో వెంకటేశ్వర పురం, అల్లీపురం డిస్ట్రిబ్యూషన్ గాంధీ గిరిజన కాలనీ అల్లీపురం టిడ్కో ఈ సెక్షన్ పరిధిలోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ సోమశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ తనమలు శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డి, శ్రీధర్, కిరణ్ డివిజన్‌లోని అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఇ విజయన్

# సిపిఎం అభ్యర్థిని ఆదరించండి

**ప్రజాశక్తి-నెల్లూరు**

కేంద్రంలోని బిజెపికి వంత పాడుతున్న వైసిపి, తెలుగుదేశం, జనసేనలను ఓడించాలని, సిపిఎం అభ్యర్థిని ఆదరించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సోమవారం నగర నియోజకవర్గ పరిధిలోని 53, 54 వ డివిజన్ శాఖ ల పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, టిడ్కో ఇళ్లు, జనార్దన్ రెడ్డి కాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ కాలనీ ఏర్పాటు చేయడంలో సిపిఎం పాత్ర గణనీయమైందన్నారు. ఈ కాలనీలో అనేక మౌలిక వసతులు కల్పన కోసం సిపిఎం అనేక కార్య క్రమాలు నిర్వహించడంలో కీలకభూమిక పోషించిందన్నారు. వరదలు వచ్చినప్పుడు కరోనా టైంలో స్థానికంగా ఉన్నటువంటి శాఖ పరిధిలో అనేక కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను ఆదుకున్నామ న్నారు. ఈ కాలనీకి ఆనుకొని ఉన్న పెన్నానది రివిట్మెంట్ పనులు పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. అదేవిధంగా టిడ్కో ఇళ్లకు లబ్ధిదారులకు పంపిణీ చేసి మౌలిక వసతులు కల్పించాలని అనేక రకాలుగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జనార్దన్ రెడ్డి కాలనీ ఉన్న సమస్యలను పరిష్కరించాలని, అనేక సమస్యలు పరిష్కరించడంలో పార్టీ ప్రజల వెంట ఉండి సాధించామన్నారు. గతంలో ఇక్కడ కార్పొరేటర్ గా పోటీ చేసిన తనను ఈ కాలనీ ప్రజలు 1100 ఓట్ల మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజల కోసం కార్మికుల కోసం ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాటం చేస్తున్న వామపక్షాలు కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో సిపిఎం, జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, సిపిఎం నగర్ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మూలం ప్రసాద్, నరసింహ, ఐద్వా నగర కార్యదర్శి పద్మ, శాఖ కార్యదర్శి జాఫర్, తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

## 'కాకాణి'కి జైలు తప్పదు:సోమిరెడ్డి

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:** నేను పెట్టిన ఏ ఒక్క కేసులోనూ శిక్ష నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి తప్పించుకోలేరని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాకాణి సృష్టించిన నకిలీ డాక్యుమెంట్లపై తాను దాఖలు చేసిన సివిల్ పరువు నష్టం దావాకు సంబంధించి కోర్టుకు వచ్చానని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి 2016 డిసెంబర్ 23న తనతో పాటు తన కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మీడియా ముందు పెట్టారన్నారు. తనను మానసికంగా, రాజకీయంగా, ఆరోగ్య పరంగా దెబ్బతీయాలనే కుట్రతోనే నకిలీ డాక్యుమెంట్లు, పాస్ పోర్టులు, వీసాలు సృష్టించారన్నారు. తెలుగు ప్రజలందరి ముందు తన కుటుంబ పరువు, ప్రతిష్టలను దెబ్బతీయాలని ఈ నేరానికి పాల్పడ్డారని తెలిపారు. ఈ కుట్రపై అప్పట్లోనే తాను క్రిమినల్ కేసు పెట్టడంతో పాటు సివిల్, క్రిమినల్ పరువు నష్టం దావాలు వేశానని చెప్పారు. ఎనిమిదేళ్ల తర్వాత ఇప్పుడు సివిల్ పరువు నష్టం దావాలో విచారణ మొదలైందని, ఈ రోజు డాక్యుమెంట్లు మార్కింగ్ చేశారని తెలిపారు. మళ్లీ 15వ తేదీన మరికొన్ని డాక్యుమెంట్ల మార్కింగ్ జరగనుందని, 21వ తేదీన విజయవాడలోని ప్రత్యేక కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసులోనూ విచారణ ప్రారంభం కానుందని తెలిపారు. మలేషియాలోని పలు బ్యాంకుల్లో తనకు, తన కుటుంబానికి ఖాతాలు ఉన్నట్లు, నిలాయ్ సిటీలో 68 ఎకరాల భూమి ఉన్నట్లు, కౌలాలంపూర్ లో ప్లాట్లు ఉన్నట్లు, నిలాయ్ సిటీలో రెండు భవనాలు ఉన్నట్లు, మలేషియాకు చెందిన ఇద్దరితో మాకు నగదు లావాదేవీలు జరిగినట్లు, బ్యాంకాక్ లో పవర్ ప్రాజెక్టు ఉన్నట్లు, హాంకాంగ్, సింగపూర్ లోనూ ఆస్తులున్నట్లు కాకాణి గోవర్ధన్ రెడ్డి నకిలీ పత్రాలు, స్టాంపులు, బ్యాంకు స్టేట్మెంట్లు తయారు చేయించారన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు, తన అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా అనుమానించే పరిస్థితి కాకాణి తెచ్చారన్నారు. 2014 ఎన్నికల సందర్భంగా విషపూరితమైన నకిలీ మద్యాన్ని పంచి ఏడుగురి ప్రాణాలు బలితీసుకున్నారన్నారు.

# ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలి


నెల్లూరు రూరల్‌లో ధర్నా చేస్తున్న నాయకులు


ముత్తుకూరులో వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-నెల్లూరు:** ఎలక్ట్రోరల్ ఎన్నికల బాండ్ల వివరాలు తక్షణమే వెల్లడించాలని సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం దేశ వ్యాప్తంగా ఇచ్చి న పిలుపు మేరకు సోమవారం స్థానిక వేదాయపాళెం ప్రాంతంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఎదుట సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోనిలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా ఎలక్ట్రోరల్ బాండ్లను ప్రవేశపెట్టి అవినీతి చేసిన సొమ్మును బ్యాంకులో దాచిపెడు తుందన్నారు. 2019 సంవత్సరంలో ఎలక్ట్రోరల్ బాండ్లను ప్రవేశపెట్టినప్పుడు సిపిఎం తీవ్రంగా వ్యతిరేకించిందని, ఇటీవల సమాచార చట్టం కింద ఎలక్ట్రోరల్ బాండ్లను ఎస్‌బిఐ బ్యాంకుల్లో 1,123 కోట్లు ఉన్నట్లు బహిర్గతమై ందన్నారు. సుప్రీంకోర్టు మార్చి 6వ తేదీ లోపు ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలని చెప్పినప్పటికీ కోర్టు ధిక్కారంగా ఎస్‌బిఐ బ్యాంకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించక పోవడం విచారకర మన్నారు, బిజెపి ప్రభుత్వానికి తలొగ్గి ఎన్నికల బాండ్ల వివరాలు బయట పెట్టడం లేదన్నారు ఇది ఆర్టికల్ 16కు భిన్నమన్నారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి ఎన్నికల బాండ్లను ఎస్‌బిఐ వెల్లడించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, 20 జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఎన్నికలకు ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వేలకోట్లు బ్యాంకుల్లో దాచుకునే దానికి బిజెపి ఈ వినాశకర విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. బ్యాంక్ యాజమాన్యం కేంద్రం మోడీ ప్రభుత్వానికి కీలుబొమ్మగా తయారై బాండ్ల వివరాలను వెల్లడించడం లేదన్నారు. ఈ వ్యవహారంపై ఒక్క సిపిఎం తప్ప మిగతా అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలు బాండ్ల రూపంలో బ్యాంకు లో అవినీతి డబ్బును దాచుకున్నాయన్నారు. అనంతరం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వేదాయ పాలెం ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండా ప్రసాద్, నందిపాటి మాలకొండయ్య, రఫీ అహ్మద్, కట్టా సతీష్, ఎస్‌కె ఖలీల్, ఎం సుధాకర్, గోన్ చైతన్య, ఎస్.కె ఖయ్యూం, పి.ఈశ్వర్ రెడ్డి, ఎస్ కె గౌస్ ఫీర్, డి రాజా, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ముత్తుకూరు**

ఎన్నిక బాండ్ల వివరాలు వెల్లడించాలని స్థానిక ఎస్‌బిఐ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించా. ఈ ధర్నా నుద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఎస్‌బిఐ కోర్టు ధిక్కారానికి పాల్పడినందున ఇప్పుడు తన గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సుప్రీంకోర్టుపై ఉందన్నారు. ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ కల్లా ఎన్నికల సంఘానికి అందజేయాలని సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాన్ని అమలు చేయడానికి బదులు జూన్ 30 వరకు పొడిగించాలని ఎస్‌బిఐ కోరడాన్ని తప్పుపడుతూ ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున, బ్రహ్మదేవి మోహన్ రావు, మన్నే పద్మమ్మ, విజయ్ కుమార్ దేవా, ఈపూరు ఉమమ్మ, మస్తానమ్మ, ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న యూనియన్ నాయకులు

**ప్రజాశక్తి-నెల్లూరు:** రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు అర్హులైన జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయింపు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయా లని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) జిల్లా కమిటీ పేర్కొంది. సోమవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్పందన కార్యక్రమంలో జర్నలిస్టు ఇళ్ల స్థలాల కేటాయింపు విధానం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ జిల్లా కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. భూమి అందుబాటులోని ప్రాంతాల్లో ధర నిర్ణయం చేసి జర్నలిస్టులు ఎంత చెల్లించాలి, ఎప్పటిలోగా చెల్లించాలో నిర్ణ యించి ప్రకటించాలన్నారు. అందుకు అనుగుణంగా జర్నలిస్టులు సంసిద్ధం అయ్యేందుకు ఆ ప్రకటన ఎంతో దోహదపడుతుందన్నారు. జర్నలిస్టులందరూ ఆర్థికంగా బలహీన స్థితిలో ఉంటారు కాబట్టి కలెక్టర్ స్పందించి ఇళ్ల స్థలాల కేటా యింపు పూర్తి చేయాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపుపై కలెక్టర్ స్పందించి అధికారులందరినీ సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేస్తామని యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు.

హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలి జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్త ర్వుల మేరకు జిల్లాలో హైపవర్ కమిటీని (దాడుల నిరోధ కమిటీ) ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) జిల్లా కమిటీ పేర్కొంది. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్యను కలిసి ఈ మేరకు జిల్లా కమిటీ సభ్యులు వినతిపత్రం అంద జేశారు. కార్య క్రమంలో ఏపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.బాలకృష్ణ, ఏపిబిజెఎ జిల్లా అధ్యక్షులు మునీంద్ర, కమిటీ సభ్యులు కె.కోటేశ్వరరావు, యువి. రమణయ్య,సిహెచ్ వి భువనేశ్వర్, కత్తి చిన్న, పి.వెంకటేశ్వర్లు, కె.కరుణానిధి, డి.మహేష్, మల్లికార్జున, బాలసుబ్రహ్మణ్యం, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

7

## యాత్ర ప్రారంభం

**ప్రజాశక్తి-కందుకూరు:** తెలుగుదేశం జనసేన పార్టీ అధినేతల ఆదేశాలతో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పరస్పరం సహకరించుకుంటూ ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జనసేన ప్రచార రథాల విజయ యాత్ర సోమవారం కందుకూరు నియోజకవర్గానికి చేరుకుంది. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు జనసేన పార్టీ నాయకులు కొట్టే వెంకటనారాయణ, వెంకట్రావు, సాయి తదితర నేతలు ఇరు పార్టీల జెండాలు ఊపి యాత్రను ప్రారంభించారు. సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను దోచుకు తింటున్న ఒక నియంతను ఇంటికి సాగనంపేందుకు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు ఉమ్మడి వేదిక పైకి రావడాన్ని ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు గోచిపాతల మోషే, చిలకపాటి మధు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

## సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాశక్తి-కందుకూరు:** కర్లపాలెం లో 14మందికి, సాలిపేట ఎస్టీ కాలనీ లో 84మందికి వెంటనే ప్యాకేజీ నగదు చెల్లించాలని కోరుతూ కందుకూరు సబ్ కలెక్టర్ జి. విద్యాధరికి ఆయా గ్రామాల నిర్వాసితులు సోమవారం వినతి పత్రం అందజేశారు. అలానే సర్వే చేసే సందర్భాలలో వలస వెళ్లిన నిర్వాసితులకు 18మంది, సాలిపేట ఎస్‌టికాలనీ వాసులకు ఎంక్వైరీ చేసి ప్యాకేజీ లిస్టు లో చేర్చాలని వినతి పత్రం లో తెలిపారు.కార్యక్రమంలో కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్య , చాపల శ్రీను వాసులు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

## మహిళా సాధికారతే లక్ష్యం

**ప్రజాశక్తి-కందుకూరు:** మండలం కేంద్రంలోని వెలుగు, మెప్మా వారు నిర్వహించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మండలంలో నాలుగో విడత చేయూత కింద 1799 మంది లబ్ధిదారులుకు వైఎస్ఆర్ చేయూత కింద మహిళల ఖాతాలలో జమ చేశారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరిగిందని గుర్తు చేశారు.అదేవిధంగా కొంతమంది మొదటిసారి రుణమాఫీ చేశారు. ఇంకా ఏమి చేస్తాడులే అన్నారు. కార్యక్రమంలో కందుకూరు మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి, ప్రభుత్వ అధికారులు, వైసిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి


## వైసిపి ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-కందుకూరు:** బీసీ ఐక్యవేదిక ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ ఆంధ్రప్రదేశ్లోని కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి మధుసూదన్ యాదవ్‌ని గెలిపించాలని స్నేహితులతో రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారంలో పాల్గొన డం జరిగింది. వైసిపి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాలను సందర్శించి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, బీసీఐక్యవేదిక యువజన అధ్యక్షులు కుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి హరిబాబు యాదవ్, హైదరాబాద్ నుండి వచ్చి ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో రమేష్ యాదవ్, దాసరి శ్రీకాంత్ యాదవ్, బ్రహ్మయ్య యాదవ్, దత్తు, పాల్గొన్నారు.




## 'కాకర్ల'కు 'బొల్లినేని' మద్దతు
## కలిసి పనిచేద్దామని ప్రకటన

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:** ఉదయగిరి తెలుగుదేశం పార్టీలో నెలకొన్న విభేదాలు సమసిపోయినట్లు కనిపిస్తున్నాయి. మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు ఉదయగిరి టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్‌కు మద్దతు ప్రకటించారు. అందరం కలిసి పనిచేద్దామని , పార్టీ విజయానికి కృషిచేస్తామని తెలిపారు. సోమవారం నెల్లూరు నగరంలోని అతిథి గ్రాండ్ హోటల్‌లో బొల్లినేని రామారావు తన అనుచరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి ఆయన అనుచరులు సమావేశానికి వచ్చారు. కొద్దిరోజులుగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడుపై వ్యతిరేకతతో ఉన్న బొల్లినేని చల్లబడ్డారు. ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆయనను హైదరాబాద్ పిలిచి మాట్లాడారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్ష పదవి అప్పగించారు. దీంతో ఆయన తన అనుచరులతో సమావేశం నిర్వహించి కాకర్ల సురేష్ విజయానికి కృషిచేయాలని పిలుపు నిచ్చారు. రామారావుకు జాతీయస్థాయిలో పదవి రావడం పట్ల నాయకుల్లో ఆనందం వెల్లువెరిసింది. నాయకులందరూ బొల్లినేని వెంకట రామారావు శు భాకాంక్షలు తెలియజేసి బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గౌరవస్థానం ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రతి కార్యకర్త నాయకులు వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కషిచేయాలని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం లో కాకర్ల సురేష్‌ని గెలిపించుకొని చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఎన్నికల వ్యూహాన్ని నాయకులు రచించాలన్నారు. వైసిపి పార్టీని తుది ముట్టించేందుకు టిడిపి కార్యకర్తలు నాయకులు కంకణ బదులుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్, మన్నేటి వెంకటరెడ్డి, చీమకుర్తి రవీంద్రబాబు, దంతులూరు వెంకటేశ్వరరావు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కాకర్ల సురేష్, బొల్లినేని మధ్య ఉన్న విభేదాలు పైక సమసినట్లు కనిపించినా ఎన్నికల్లో ఎలా పనిచేస్తాయో చూడాలి..


బొల్లినేని వెంకటరామారావును సన్మానిస్తున్న నాయకులు

## ఇంటింటింటికి సంక్షేమ పథకాలు

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:** మేదర మెట్లలో జరిగిన 'సిద్ధం' సభకు ప్రజల నుంచి స్పందన లభించిందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి సిద్ధం సభకు పెద్ద సంఖ్యలో హాజరైన వారందరికీ హృదయపూర్వక కతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. దాదాపు 60 ఏళ్లుగా తమ కుటుంబం రాజకీయాల్లో ఉందని, ఏదైనా మహాసభలకు ప్రజల్ని తరలించాలంటే బస్సులు, లారీలు ఏర్పాటు చేసి రండి రండంటూ అందర్నీ బతిమాలి రప్పించాల్సి వచ్చేదన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు జాతీయస్థాయి నాయకులు నెల్లూరుకు వచ్చినప్పుడు కూడా చూశామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాయి కనుక మనం ఇంటి నుంచి బయటకు అడుగుపెట్టి నేరుగా జగన్‌మోహన్‌రెడ్డికి మనం ఆశీస్సులు అందించాలనే లక్ష్యం నిన్న ప్రజల్లో కనిపించిందని తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి

## వేధింపుల నుంచి కాపాడాలని వినతి

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:** మండలంలోని వరి గొండ ప్రాథమిక వైద్య ఆరోగ్యం కేం ద్రం వైద్యాధికారిపై ఎఎన్‌ఎంలు సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఎఎన్‌ఎంల ఆవేదన మేరకు వివరాలిలా ఉన్నాయి.. రెండు సంవత్సరాల క్రితం బదిలీపై వచ్చిన డాక్టర్ నరసింహారావు తమను అకారణంగా వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. కనీసం మహిళలు అనే గౌరవం కూడా లేకుండా అసభ్యపదజాలం ఉపయోగిస్తూ తమను తీవ్రంగా అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమీక్ష పేరుతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. రాత్రి సమయాల్లో ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ఆయన ప్రవర్తిస్తున్న తీరుతో కుటుంబాలలో కలహాలు చోటు చేసు కుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అసభ్యప్రవర్తనపై విచారణ జరిపించి, తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## పోర్టులో రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి-గుడూరు:** 53 జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా రక్తదానం రామాయపట్నం పోర్టులో సోమవారం జరిగింది. కావలి లైన్స్, క్లబ్ రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో సుమారు వందమందికి పైగా పోర్టు ఉద్యోగులు రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోర్టు నిర్వాహకులు పేరుమాలు శేషు కుమారు మాట్లాడుతూ క్షతగాత్రులని సకాలంలో ఆదుకొని ప్రాణాలు కాపాడేందుకు రక్తదాన శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న రక్తదాన శిబిరాలతో వందలాది మంది బాధితుల ప్రాణాలు కాపాడగలు గుతున్నామని తెలిపారు



## మాగుంట'ను కలిసిన దివి శివరాం


**ప్రజాశక్తి-కందుకూరు:** ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కందుకూరు నియోజక వర్గం మాజీ శాసనస భ్యులు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం ఒంగోలు పట్టణంలోని ఆయన నివాసానికి చేరుకొని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తదితరులున్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్‌లతో సమావేశం

**ప్రజాశక్తి-కందుకూరు:** పట్టణ బూత్ లెవెల్ ఏజెంట్ ల జమావేశం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఫలితాలు రావాలంటే బూత్ లెవెల్ ఏజెంట్ లు క్రియాశీలక పాత్ర పోషించితేనే సాధ్యం అవుతుందన్నారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పరిశీలకులు సానికొమ్ము రంగనాయక రెడ్డి, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## టిడిపి ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-కందుకూరు:** శంఖారావం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13వ వార్డు చుట్టుగుంట రోడ్డు లోగల పోలేరమ్మ ఆలయం వద్ద నుంచి సోమవారం జరిగిన ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నా గే శ్వ ర రా వు సతీమణి ఇంటూరి సౌజన్య , మహిళలు పాల్గొన్నారు.తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని సౌజన్య స్థానిక మహిళలకు వివరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు యల్లంటి మాల్యాద్రి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చు లక్ష్మిరాజ్యం, మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు మహిళలు పట్టణ మహిళా కమిటీ నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

# కంటైనర్ టెర్మినల్‌ను యథావిధిగా కొనసాగించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు:** కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ను వెంటనే తిరిగి ప్రారంభించాలని, కంటైనర్ టెర్మినల్ ఆపరేషన్స్‌పై కలెక్టర్ స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలే కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కంటైనర్ టెర్మి నల్ ను కొనసాగించాలని ఆందోళన చేస్తున్న పోర్టు ఆధారిత ఉద్యోగులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వామపక్ష నాయకులపై దురుసుగా ప్రవర్తించడాన్ని సిఐటియు జిల్లా కమిటీ ఖండిస్తుందన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోర్టులో ఖాళీ కంటైనర్లతో షో చేశారని, మంత్రి చేసిన ప్రకటనను అనుసరించి పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను యథావిధిగా కొనసాగించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కంటైనర్ టెర్మినల్ ను యథావిధిగా కొనసాగించాలని ఆందోళన చేస్తున్న పోర్టు ఆధారిత ఉద్యోగులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వామపక్ష నాయకులపై దురుసుగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఆ సమయంలో కృష్ణపట్నం పోర్టులో అదానీ ప్రయివేటు సైన్యాన్ని మొహరించి భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. అనంతరం సిఐటియు కృష్ణపట్నం పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ పోర్టు కంటైనర్ టెర్మినల్ ను మరో ప్రాంతానికి తరలించడం వల్ల సుమారు పది వేల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతారన్నారు. అంతే కాకుండా ఉద్యోగ, ఉపాధి కోల్పోయి నిరుద్యోగ సమస్య అధికం అవుతుందన్నారు. ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. పోర్టును సొంతం చేసుకున్న అదాని కేవలం తన సొంత వ్యాపార ప్రయోజనాల కోసమే పోర్టును డర్టీ పోర్టుగా మార్చివేస్తున్నారన్నారు. కంటైనర్ టెర్మినల్ యథావిధిగా కొనసాగింపు షెడ్యూలు ఇవ్వకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరి ంచారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె. అజయ్‌కుమార్

## మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు**

కావలి మున్సిపాలిటీలో కరోనా సమయంలో దినసరి కూలీలుగా తీసుకున్న కార్మికులను, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి హాజరైన కావలి మున్సిపాలిటీ కార్మికులు, యూనియన్ నాయకులు కలెక్టర్ ఎం.హరినారాయణన్‌ను కలిసి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి గోపాల్ మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీలో కరోనా సమయంలో పారిశుధ్య పనులు నిర్వహించే దానికి ఎవరూ ముందుకు రాని సమయం లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దాదాపు 70 మంది కార్మికులు రోజువారి వేతన కార్మికులుగా చేరారన్నారు. ఆ సమయంలో రోజువారీ వేతన కార్మికులగా చేరిన వారందరినీ మున్సిపల్ కార్మికులుగా గుర్తిస్తామ న్నారు. ఆప్కాస్ విధానంలో నియామకం చేస్తామని అధికారులు నమ్మబలికార న్నారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, బాబు, శ్రీనివాసులు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అల్లాడి గోపాల్

## పేదల సంక్షేమమే ధ్యేయం

**పజాశక్తి-పొదలకూరు,** :పేదల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసి జనరంజక పాలన అందించారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అమ్మగారిపాలెం గ్రామంలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలను మంత్రి ప్రారంభించారు. మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. గ్రామంలోని ఎస్టీ కాలనీలో శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామస్తుల సుదీర్ఘకాల కోరిక అయిన శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి టీటీడీ నిధులను సమకూర్చి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని, త్వరలోనే దీన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

## బ్రీడింగ్ సెంటర్ కార్మికులకు వారాంతపు సెలవులు కేటాయించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు**



కొండాపురం మండలం, చింతలదేవి లోని నేషనల్ కామధేను బ్రీడింగ్ సెంటర్ లో పనిచేస్తున్న కార్మికులకు యాజమాన్యం వారాంతపు సెలవులు కేటాయించాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసిన కార్మికులు, సిఐటియు నాయకులు తమ సమస్యలను వివరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ నేషనల్ కామధేను బ్రీడింగ్ సెంటర్, సిఎల్ఎఫ్ లో పశువుల సంరక్షణ కోసం, గొర్రెల పెంపకం కోసం, యానిమల్ అటెండర్లుగా దాదాపు 100 మంది కార్మికులు 10, 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారన్నారు. కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, ఇక్కడ ప్రమాదాలు జరిగిన సమయంలో కార్మికులకు ఎటువంటి భద్రత లేదన్నారు. కనీసం వారాంతపు సెలవులు కూడా ఇవ్వడం లేదు. ఆదేమని అధికారులను అడిగితే వారాంతపు సెలవులు ఇవ్వాలని మీకు ఎటువంటి జీఓ లేదు, అందువలన మీకు సెలవులు ఇవ్వడం కుదరదని అక్కడ అధికారులు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నడుపుతున్న కామధేను బ్రీడింగ్ సెంటర్లో వారాంతపు సెలవులు అమలు జరుపక పోవడం దారుణమన్నారు. అధికారులు స్పందించి వారికి వారాంతపు సెలవులు కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కొండయ్య, నాగేశ్వరరావు, రవితేజ, గిరి తదితరులు పాల్గొన్నారు.

## పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు

**ప్రజాశక్తి-మర్రిపాడు** : శాస్త్రీయ సలహా మండలి సమావేశం ప్రాముఖ్యతను, జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులను బట్టి శాస్త్రవేత్తలు ప్రణాళికలను రూపొందించాలని డాక్టర్ సి.రమణ తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు శాస్త్రీయ సలహా మండలి సమావేశం, జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలని సూచించారు. డాక్టర్ బి.ముకుంద రావు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో అవలంభించాల్సిన పద్ధతులను, విస్తరణా కార్యక్రమాలను ఎలా నిర్వహించాలో తెలియజేశారు. అలాగే రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, అలాగే రైతుభరోసా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలకు కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిందిగా కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు 2023-24లో నిర్వహించిన వివిధ పరిశోధనలు, ప్రదర్శనలు, పథకాలు, విస్తరణ కార్యక్రమాల ఫలితాలను శాస్త్రీయ సలహా మండలి ముందు విశ్లేషించారు. శాస్త్రవేత్తలు, రైతులు, అధికారులు కలిసి 2024-25లో నిర్వహించాల్సిన విస్తరణ కార్యక్రమాలను ప్రతిపాదించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ అధికారి గుంటూరు డాక్టర్ ముకుందరావు, ఆత్మా డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ, జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.లలిత శివజ్యోతి, వ్యవసాయ పరిశోధన స్థానాల అధిపతులు డాక్టర్ ఒ.వెంకటేశ్వర్లు, డాక్టర్ యు.వినీత, డాక్టర్ కలీముల్లా, శాస్త్రవేత్త, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, డ్వామా అధికారులు, ఎ.పి. సీడ్స్ అధికారులు, ముత్తుకూరు ఫిషరీస్ కాలేజ్ నుండి శాస్త్రవేత్తలు, నెల్లూరు వరి వ్యవసాయ పరిశోధన స్థానం నుండి శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆదర్శ రైతులు, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యాపకునికి అరుదైన అనుమతి

**ప్రజాశక్తి-కందుకూరు** : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ ఎన్ తిరుపతి స్వామికి ఆంధ్ర ప్రదేశ్ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, వైల్డ్ లైఫ్ వారి నుంచి తూర్పు కనుమలలోని నల్లమల, శేషాచల అడవులను సందర్శించి అక్కడ ఉన్న వృక్ష సంపద, జీవ వైవిధ్యాన్ని అధ్యయనం చేయడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. కడప, వెంకటగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న వృక్ష శాస్త్ర అధ్యాపకుల బందానికి డాక్టర్ తిరుపతి స్వామి సారథ్యం వహిస్తారు. ఈ అనుమతి ఈ సంవత్సరం మార్చి 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సర కాలంలో వీరు తూర్పు కనుమలలో గల అరుదైన వక్ష సంపద ఔషద గుణాలను అధ్యయనం చేసి, తద్వారా మానవాళికి ప్రయోజనం చేకూర్చేందుకు ఈ క్షేత్ర స్థాయి పర్యటన ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవి కుమార్ తెలిపారు. డాక్టర్ తిరుపతి స్వామికి రీసెర్చ్ గైడ్ షిప్ ను మంజూరు చేశారు.

## సేవా మూర్తులకు సన్మానం



**ప్రజాశక్తి-కావలి** : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త నృత్య కళా నిలయంలో సంయుక్త సేవాసంస్థ ద్వారా గత పది సంవత్సరాలుగా పేదలకు సేవలందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎల్.ఇ.ఆర్. లీలావతి, పాద్రి ప్రమీల, వడ్డి సంతోషం, బుర్రా భారతి, డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ ప్రమీల, డాక్టర్ కర్నాటి నాగ భార్గవి, బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయలక్ష్మి, స్కూల్ అసిస్టెంట్ జె కళ్యాణి, కరెంట్ ఆఫీస్ ఉద్యోగి పి.ఉషారాణి, లెక్చరర్ ఎస్ వి సౌందర్యలను మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ సభ్యులు డాక్టర్ బి.సతీష్, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ పి.శివ ప్రసాద్, పాద్రి వెంకటేశ్వర్లు, బుర్రా రఘుకుమార్ రెడ్డి, ఎమ్ అజిత్ బాబు, ఎమ్ఎవిఎస్ ప్రసాదరావు, షేక్ ఖాదర్ భాషా, నెల్లూరి శివప్రసాద్ రెడ్డి, పి వి సాయి తేజ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నరెడ్ల, సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగవల్లి లిఖిత పాల్గొన్నారు. కార్యక్రమంలో సంయుక్త నృత్య కళానిలయం చిన్నారుల నృత్యాలు అలరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందుకు పోతూ ఉన్నారని తెలిపారు. మహిళలపై వివక్షత చూపరాదని తెలిపారు. చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసి బాల్యాన్ని చిదిమేస్తున్నారని తెలిపారు. ఎన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టినా కూడా మార్పు రాకపోవడంపై ఆవేదనను వ్యక్తం చేశారు. నేడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంయుక్త సేవాసంస్థ ద్వారా గత పది సంవత్సరాలుగా పేదలకు సేవలందిస్తున్న మహిళామణులందరిని సంయుక్త సేవాసంస్థ ద్వారా సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు.

## డిక్షనరీలతో సూచనలివ్వాలి

**ప్రజాశక్తి-ఉదయగిరి** : పిక్టోరియల్ డిక్షనరీ ఉపయోగించి విద్యార్థులకు సూచనలు చేయాలని ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక యాదవ్ పాలెం పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పిక్టోరియల్ డిక్షనరీ ఉపయోగించి విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని, అలాగే మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులు అందరికి ఇరవై ఎక్కాలు నేర్చుకునేటట్టు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. త్వరలో జరగబోయే ఎస్ఏ-1 పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసి విద్యార్థులందరికి ఆ ప్రశ్నపత్రాల ద్వారా గానే అభ్యాసాలను కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో అన్ని రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు ప్రభుత్వం సప్లయి చేసిన కెమికల్స్‌తో తరగతి గదుల పరిసరాలు మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలని ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్‌డిఎమ్ రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సుబ్బమ్మ పాల్గొన్నారు.

## ప్రతి మహిళా లక్షాధికారి కావాలి

**ప్రజాశక్తి-ఉదయగిరి**



దేశంలో ప్రతి మహిళా లక్షాధికారి చేయడమే లక్ష్యం 'లక్షపతిదీదీ' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైఎస్ఆర్ క్రాంతి పథకం ఏపిఎం భాఖారవీణాత్యరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో పొదుపు మహిళలతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న లైవ్ ప్రోగ్రామ్ వీక్షించారు. అనంతరం ఏపిఎం మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయితీ నుండి గ్రూపుల్లో ఇద్దరూ 70మంది పొదుపు మహిళలను గ్రూపుగా తయారుచేసి వారికి సాయం ఉపాధి పొందేందుకు ప్రయత్నాలు అందజేశామన్నారు. ఈ ప్రయత్నాలు ద్వారా వారు బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం కూడా మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సిసిలు రత్నకుమారి, అనిల్, అకౌంటెంట్, లిల్లీ పాల్గొన్నారు.

## 'స్పందన'కు నాలుగు అర్జీలు

**ప్రజాశక్తి-కందుకూరు** : కందుకూరు పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 4 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ ఎదుట సిపిఎం ఆందోళనలు




కావలిలో ఆందోళన చేపడుతున్న నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి-కావలి రూరల్**

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కావలి ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు ఎన్నికల బాండ్లు ఇవ్వడం చట్ట విరుద్ధమని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పునిచ్చిందని దాని వివరాలను మార్చి 6వ తేదీ లోపు వెల్లడించాలని ఆదేశించగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆ వివరాలను గడువు లోపల వెల్లడించకుండా జూన్ 25వ తేదీ వరకు గడువు ఇవ్వాలని కోర్టును కోరడం చాలా దారుణమన్నారు. దేశంలోనే అతి పెద్ద బ్యాంకు అయినా ఎస్‌బిఐ మొత్తం సమాచారాన్ని ఇచ్చేందుకు గంట సమయం కూడా పట్టదని ఇప్పటికే ఇచ్చిన గడువే ఎక్కువ అని ఇంకా గడువు కోరడం ఆశ్చర్యకరమైన విషయమని తెలిపారు. ఇలా గడువు కోరడం కేంద్రంలో ఉన్న బిజెపిని బలపరిచే విధంగా ఉందని ఇలా చేయడం బ్యాంకు అధికారులకు తగదని ఉద్దేశపూర్వకంగా గానే ఎన్నికలు జరిగేంత వరకు కాలయాపన చేయాలని చూస్తున్నారన్నారు. ఇది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తొత్తుగా విధంగా ఉందన్నారు. బ్యాంకు అధికారులు కేంద్ర ప్రభుత్వానికి లోబడి ఇలా చేస్తున్నారని ఇప్పటికైనా కోర్టు తీర్పును గౌరవించి ఎన్నికల బాండ్లకు సంబంధించిన దాతల పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వి.మల్లికార్జున రావు, నాయకులు ఎస్‌కె మస్తాన్, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, ఎస్.కె. మహబూబ్ బాషాతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి కోవూరు** : రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పిలుపు మేరకు సోమవారం కోవూరులోని రైల్వే రోడ్డులోని స్టేట్ బాంక్ ఎదుట నిరసన తెలియజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నవరపు శేషయ్య మాట్లాడుతూ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత ఎన్నికల్లో వివిధ సంస్థల నుండి తీసుకున్న ఎన్నికల బాండ్లు ఎస్‌బిఐ లోపు సుప్రీంకోర్టుకు సమాచారం సమర్పిస్తామని చెప్పినా ఇప్పటివరకు బిజెపి స్టేట్ బ్యాంకు వద్ద సమాచారం తీసుకోలేదన్నారు. దేశంలోని వివిధ బ్రాంచ్ మేనేజర్ల నుండి ఎంత మొత్తం ఎన్నికల ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసింది వివరించాలని కోరారు. అంతరం కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంక్ మేనేజర్‌కు అర్జీనిచ్చారు. కార్యక్రమంలో బుజ్జయ్య, చాన్ బాషా, అఫ్రోజ్, మోహన్, రమేష్, కాలేషా, తిరుపతి, ఉమాయన్, తదితరులున్నారు.

# ఫిషింగ్ హార్బర్ ప్రారంభ పనులు పరిశీలన

**ప్రజాశక్తి-బిట్రగుంట**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

బోగోలు మండలం ఎంపిడిఒ కార్యాలయం లో మార్చి 11 ఉన్న వర్చువల్‌గా సిఎం చేతుల మీద ప్రారంభం కానున్న కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాటు చేసిన పనులను కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ మార్చి 11 బోగోలు మండల పరిధిలోని జువ్వలదిన్నె గ్రామంలో రూ.288.80 కోట్లతో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో బ్లూ రెవల్యూషన్, సాగరమాల పథకముల కింద రూ.288.80 కోట్ల వ్యయంతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని మారిటైం బోర్డు పర్యవేక్షణలో నిర్మించారు. ఈ హార్బర్ ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగు పడునున్నా యని తెలిపారు. మత్స్య సంబంధ అనేక పరిశ్రమలు కూడా ఇక్కడ ఏర్పాటు అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయని ఈ హార్బర్ ఏర్పాటుతో 6100 తీర ప్రాంత మత్స్యకారులకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. 1250 వివిధ రకాల ఫిషింగ్ బోట్లు నిలిచేందుకు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న మత్స్యకారుల చిరకాల కోరిక నెరవేరడంపై మత్స్యకారులందరూ తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బోగోలు ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనానాయక్, తహశీల్దార్, ఎంపిడిఒ, అధికారులు, తదితరులున్నారు.

# దౌరువు ఆక్రమణపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్**



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

పురాతన కాలం నాటి దోరువును కొందరు అక్రమార్కులు ఓ రెవెన్యూ అధికారి సహాయంతో రూ.కోట్లు విలుజేసే నరసాపురం దొరువు స్థలాన్ని అధికార నకిలీ పత్రలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్‌కు చేయించుకున్నారని దానిపై అధికారులు స్పందించి గ్రామస్తులు ఆనాదిగా వాడుకుంటున్న దొరువును కాపాడాలని నరసాపురం, మైపాడు గ్రామస్తులు ఆవేదన చెందారు. ఈ మేరకు సోమవారం రైతులు, ఆయా గ్రామాల ప్రజలు స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జగదీష్‌కు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారి, దొరువు ఆక్రమణదారుడు ఫోనులో మాట్లాడుకున్న సంభాషణను డిప్యూటీ తహశీల్దార్ జగదీష్‌కు వినిపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నరసాపురం, మైపాడు ఇరు గ్రామస్తులు వాడుకుంటున్న సర్వే నెంబర్ 163/1,164/1లో ఉన్నా దొరువును నెల్లూరుకు చెందిన ముత్యాల చంద్రశేఖర్ అనే వ్యక్తి ఓ రెవెన్యూ అధికారి సాయంతో దొంగపత్రాలు సృష్టించి ఆక్రమించారన్నారు. అదేవిధంగా ఆక్రమించిన స్థలంలో అనుమతులు లేకుండా బారి కట్టడాలు నిర్మిస్తున్నారని వారు వాపోయారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు ముత్యాల వెంకట శేషయ్య, మణి, రఘురామయ్య, అనిల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలదిన్నెలో పర్యటన



**ప్రజాశక్తి-కావలి రూరల్**

మండల పరిధిలోని ఆముదాలదిన్నె గ్రామంలో టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పర్యటించారు. ఊర్లోకి అడుగుపెట్టిన కావ్య క్రిష్ణారెడ్డికి పూలవర్షం నడుమ గ్రామ వీధుల్లో భారీ ర్యాలీ, నిర్వహిస్తూ కాబోయే ఎంఎల్‌ఎ కావ్య అంటూ నినదించిన అముదాలదిన్నే గ్రామ ప్రజలు ఎంఎల్‌ఎగా తిరిగి గ్రామానికి రావాలంటూ రామాలయంలో గ్రామస్తులు పూజలు నిర్వహించగా, వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్థులతో కలిసి చలివేంద్రాన్ని, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఉత్సాహం, ఆనందం చూస్తుంటే గెలిచిన ఆనందం కలుగుతుందన్నారు. రూరల్ మండలంలో మొదటిగా వచ్చిన గ్రామం ఆముదాలదిన్నె అని తెలిపారు. గ్రామానికి విచ్చేస్తే మీరు చూపిన ఆప్యాయత, అనురాగం ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు. మీ శ్మశానాన్ని కూడా ఆక్రమించిన వ్యక్తి మన ఎంఎల్‌ఎ అని విమర్శించారు. తుమ్మలపెంట రోడ్డుకు 5 సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేస్తే రోడ్డు వేయలేని ఎంఎల్‌ఎ మనకు అవసరమా అని ప్రశ్నించారు. గ్రామంలో సిసిరోడ్లు లేవు, డ్రెయినేజీలు లేక రోడ్డుపై మురుగు పారుతుందన్నారు. ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా స్వాహా చేయడమే ధ్యేయంగా ఎంఎల్‌ఎ ఉన్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఉన్న పథకాలే కాకుండా బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకం ద్వారా మరిన్ని పథకాలు కూడా ఇవ్వనున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఎంఎల్‌ఎగా గెలిచిన వెంటనే సొంత డబ్బులు పెట్టి అయినా సరే తుమ్మలపెంట రోడ్డును పూర్తి చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు. గ్రామం నుండి 400 ఓట్ల మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మండల కో-ఆర్డినేటర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పాల నారాయణ, మాజీ సర్పంచ్ ఉప్పాల మాలకొండయ్య, మాజీ సర్పంచ్ అరగల రాములు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు జంపాని శ్రీను, షేక్ అహ్మద్, షేక్ రఫీ, ఉప్పాల దినేష్, కొమర ప్రసాద్, కోసూరి వెంకటేశ్వర్లు, టిడిపి - జనసేన నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-కావలి**



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

తెలుగుదేశం - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తనను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కావలి పట్టణంలో తొలిసారిగా చేపట్టిన ఎన్నికల ప్రచారం బృందావనం కాలనీ నుండి అత్యుత్సాహంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. ప్రారంభించారు. ట్రంక్ రోడ్డుపై పశ్చిమాన ఉన్న ప్రతీవ్యాపార సంస్థలోకి వెళ్లి అక్కడి యజమానులను, ఉద్యోగులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కరచలానాలు చేస్తూ, తన మేనిఫెస్టో అందజేస్తూ రానున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా గెలిచేందుకు ఆశీర్వదించాలని కోరారు. తమ వద్దకు వచ్చిన నూతన అభ్యర్థి కావ్యా క్రిష్ణారెడ్డికి వ్యాపార వర్గాలు కూడా ఘన స్వాగతం పలికాయి. ఆయనను శాలువాలతో, బొకేలతో సత్కరించారు. ప్రచారం నిర్వహిస్తున్న క్రిష్ణారెడ్డితో సెల్ఫీలు దిగడానికి, కరచాలనం చేయడానికి, యువకులతో పాటు, కొనుగోలుదారులు సైతం పోటీపడ్డారు. మూడు దశాబ్దాలుగా కావ్యతో ఉన్న అనుబంధాన్ని వ్యాపారవర్గాలు గుర్తుచేసుకుంటూ తమ మద్దతు మీకేనంటూ అభయమిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు, కావలి నియోజకవర్గంలో తాను చేయబోయే పనులతో ఉన్న లోకల్ మేనిఫెస్టోలోని కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కొన్ని దుకాణాల వద్ద ఇస్త్రీ చేసి, ఆటో ఎక్కి, స్కూటీ నడిపి, కూలీలతో మమేకమై సాగారు. జనం కష్టనష్టాలను తెలుసుకుంటూ ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలతో ఎంత వరకు న్యాయం జరిగిందో తెలుసుకుంటూ బాధలను ఆలకించారు. పదివేల సాయం అంటూ చేసి, రెట్టింపు ట్రాఫిక్ జరిమానాలు విధిస్తున్నారన్న ఆటోవాలాల ఆవేదనను ఆయన విన్నారు. దినసరి కూలీ ఐదారు వందలు వస్తున్నప్పటికీ, పెరిగిన ధరలతో వచ్చే ఆదాయం ఏమూలకు రావడం లేదన్న మహిళల ఆవేదన తెలుసుకున్నారు. బస్సు ఛార్జీలు 100 శాతం, ఇంటి టాక్స్, కరెంట్ బిల్లులు 100 శాతం పెంచి ఇళ్లు గుల్ల చేస్తున్న జగన్ ప్రభుత్వంపై జనం మండిపాటును ఆయన శ్రద్ధగా విన్నారు. త్వరలో కష్టాలన్నీ తీరుతాయని తెలుగుదేశం ప్రభుత్వం రానుందని, సైకిల్ గుర్తుపై ఓటేసి తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి, జనసేన రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, నియోజకవర్గ నేతలు, మండల నేతలు, వార్డు నాయకులు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల కోసమే పోరాటం




**ప్రజాశక్తి-కావలి** : రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పోరాటం చేస్తామని, తమ పార్టీ ఆవిర్భావం కూడా దాని కోసమే అని జై భారత్ నేషనల్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం కావలి "జర్నలిస్ట్ క్లబ్"లో జైభారత్ నేషనల్ పార్టీ విలేకరుల సమావేశం నిర్వహించారు. జైభారత్ నేషనల్ పార్టీ కావలి కన్వీనర్ అసెంబ్లీ అభ్యర్థి నరేంద్ర ముప్పసాని, అరుణ మాకినేని (స్టేట్ సెక్రెటరీ), స్టేట్ యూత్ ప్రెసిడెంట్ సిద్ధుల ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంలోని సమస్యలపై, జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా కావలి జర్నలిస్ట్ క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం, ఉన్నతమైన లక్ష్యాలతో సమాజ మార్పు కోసం ప్రజలలో నుండి పుట్టిన పార్టీ అన్నారు. ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ, గూండాల కోసం పెట్టిన పార్టీ కాదు అని వివరించారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి రూ.100 కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.1కోటి గ్రాంట్, ప్రతి ఒక్కరికీ రూ.10 లక్షల బీమా, మధ్యతరహా, చిన్న భారీ పరిశ్రమలు, మహిళకు ఆస్తి హక్కు ఉండాలని, ఆర్‌టిసి ఉచిత ప్రయాణం, ముఖ్యమైన ఎపి ప్రత్యేక హోదా, హక్కుల కోసం జై భారత్ పార్టీ పుట్టిందన్నారు. పట్టణంలో పారిశుధ్యం పనుల లోపం బలంగా ఉందన్నారు. మురికి గుంతల, పందులు, కుక్కలు, దోమల బెడతో ప్రజలు సతమతవుతూ, తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా రన్నారు. కావలిలో అభివృద్ధి నోచుకోక అక్రమా లకు ఊతం పలుకుతున్నారని తెలిపారు. జై భారత్ నేషనల్ పార్టీ పల్లె మేలుకొలుపు కార్యక్ర మంలో ప్రజలు వెల్లడించారని, ఆ పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్థి నరేంద్ర ముప్పసాని తెలియజేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ప్రజాకోసం పనిచేసే జై భారత్ పార్టీని ఆదరించి ఓటు హక్కును వినియోగించి అభివృద్ధిలో ప్రజలు మేము సైతం అంటూ ముందుకు రావాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరుణ మాకినేని అన్నారు. ప్రజల సమస్యలు, యువత ఉపాధి, భవిత విషయంలో, విద్య రంగా అభివృద్ధిలో ప్రభుత్వం విఫలమైందన్నా రు. రాష్ట్రంలోని యువకులు ఆలోచించి నవ సమాజ నిర్మాణం కోసం జైభారత్ నేషనల్ పార్టీతో కలసి ముందుకు సాగాలని మీటింగ్‌ను ఉద్దేశించి యూత్ ప్రెసిడెంట్ సిద్ధు మాట్లాడారు.

## తుళ్లూరు గోపాల్‌కు మాతృవియోగం

**ప్రజాశక్తి-విడవలూరు**



లక్ష్మమ్మ (ఫైల్)

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్‌కు సోమవారం మాతృ వియోగం కలిగింది. తుళ్లూరు గోపాల్ తల్లి తుళ్లూరు లక్ష్మమ్మ (87) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఆమె అంత్యక్రియలు తేదీ 12వ తేదీ ఉదయం 9 గంటలకు విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలోని వారి స్వగృహంలో జరుగునని తెలియజేశారు.




మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

## 'స్పందన' సమస్యలకు పరిష్కారం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అందజేసే అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత పేర్కొన్నారు. ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 7 అర్జీలు అందినట్లు ఆర్‌డిఒ తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహశీల్దార్లకు రెవెన్యూ సిబ్బందికి స్పందన అర్జీలను సిబ్బందికి స్పందన అర్జీలను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించామని తెలిపారు. పలు భూ సమస్యల గురించి అందిన అర్జీలను పరిశీలించి సంబంధిత తహశీల్దార్లకు వెంటనే పరిష్కార తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయం ఎఒ, డిటిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సరస్వతి విగ్రహ మందిరం ప్రారంభం

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఫాల్గునమాస సోమవారం పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతన సరస్వతి విగ్రహ మందిరాన్ని కోవూరు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తనయుడు నల్లపరెడ్డి రజితుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి.నిరంజన్‌బాబురెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సరస్వతి విగ్రహం అర్చకులు శ్రీకాంతాచార్యుల, శేఖర్ స్వామి, జగదీష్, ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ట్రస్టు కార్యదర్శి డాక్టర్ మల్లికార్జునరెడ్డి, ఎంపిపి టి.పార్వతి, వైస్ ఎంపిపి నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైరున్ హరిప్రసాద్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, నేతలు పాల్గొన్నారు.

### డాక్యుమెంటు పోయినది

ఇండ్ల రవికుమార్, తండ్రి రమణయ్య, కొత్తూరు రోడ్డు, కోవూరు గ్రామం మరియు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అను నేను నా **ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్ నెం.272/2007 తేది:05-03-2024** న ఇనమడుగు సెంటర్ నుంచి కొవూరు బజార్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తమై తీసుకెళుతున్న సమయంలో సుమారు 11.30 గంటల ప్రాంతంలో బైక్‌పై వెళతుండగా మార్గమధ్యలో పోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల దయచేసి ఈ సెల్ నెం.**9110308575** కు సంప్రదించవల సినదిగా కోరుతున్నాను.

**ఇండ్ల రవికుమార్, తండ్రి రమణయ్య**
C/o మల్లవరపు చిరంజీవి,
ఇనమడుగు గేట్ సెంటర్, పడుగుపాడు గ్రామం,
కోవూరు మండలం, నెల్లూరు జిల్లా.

### డాక్యుమెంటు పోయినది

**నలబోతు హజరత్తయ్య,** తండ్రి లేట్ **రంగయ్య,** చుండుగుంట, కోవూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అను నేను నా **ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్ నెం.1230/2012 మరియు లింక్ డాక్యుమెంట్ నెం. 152/2005 రు తేది:27-12-2023** న చుండుగుంట ఏరియా నుంచి కొవూరు బజార్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తమై తీసుకెళుతున్న సమయంలో సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో బైక్‌పై వెళతుండగా మార్గమధ్యలో పోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల దయచేసి ఈ సెల్ నెం. **98663 05173** కు సంప్రదించవల సినదిగా కోరుతున్నాను.

**నలబోతు హజరత్తయ్య,** తండ్రి లేట్ **రంగయ్య,**
చుండుగుంట, కోవూరు,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

# టిడిపి ఆత్మీయ సమావేశం

**ప్రజాశక్తి-ఉదయగిరి** : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉదయగిరి నియోజకవర్గావర్గ ఉమ్మడి అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను ఎంఎల్‌ఎ అభ్యర్థిగా బలపరిచారని ఆ అభ్యర్థి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. సోమవారం నెల్లూరులో ఉదయగిరి నియోజకవర్గం లోని టిడిపి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్ణయాన్ని ఎవరు కూడా అగౌరవపరచొద్దని పార్టీ నిర్ణయమే తనకు శిరోధార్యమని సూచించారు. టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేసే 50వేల మెజార్టీతో గెలిపించాలని సూచించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్ష పదవి వచ్చిన సందర్భంగా బొల్లినేని వెంకట రామారావును కాకర్ల సురేష్ కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్, చంద్ర మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మల్లంపాటి వెంగయ్య, పాలకొల్లు విజయభాస్కర్ రెడ్డి, 8 మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బొల్లినేని' నియామకంపై హర్షం



**ప్రజాశక్తి-ఉదయగిరి** : మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు టిడిపి జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించడంపై నారా చంద్రబాబుకు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావును తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించడంపై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఐదు జాతీయ రహదారులను తీసుకొచ్చి కామధేను ప్రాజెక్టును మెట్టప్రాంత ప్రజలకు అందించి విద్య వైద్య రంగాలలో ఎంతో అభివృద్ధి చేసిన వెంకట రామారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరాన్నారు.

# టిడిపిలో చేరికలు



కాకర్ల సురేష్‌తో మాట్లాడుతున్న ముస్లిం మహిళలు

**ప్రజాశక్తి-ఉదయగిరి**

రికార్డులు తిరగరాస్తు 50వేల మెజార్టీతో గెలిపిస్తామని ఉదయగిరి ముస్లిం మైనార్టీ సోదరులు మహిళలు టిడిపి నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు భరోసా ఇచ్చారు. వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మ రాజుచెరువు సమీపంలో టిడిపి కార్యాలయంలో ఉదయగిరి దేవలాలు గడ్డ కావలి రోడ్డు ఎస్‌టి బిసి కాలనీ వాసులు ముస్లిం మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని టిడిపి తీర్థం పుచ్చుకొన్నారు. ఈ సందర్భంగా ముస్లిములు మాట్లాడుతూ 50వేల మెజారిటీతో ఉదయగిరిపై తెలుగుదేశం జెండా ఎగురవేసేందుకు తామంత మీ వెంట ఉంటామని హామీనిచ్చారు. ప్రధానంగా ఉన్న సమస్యలను కాకర్ల దృష్టికి మహిళలు తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు రోడ్లు విద్యుత్ దీపాలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కాకర్ల మాట్లాడుతూ తనకు తోడుగా ఉండండి మీకు అండగా ఉంటానని మనందరి భరోసా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును ఆయనను ముఖ్యమంత్రి చేసుకుంటేనే సాధ్యమవుతుందన్నారు. 13వ తేదీ నుండి సీతారాంపురం చిన్న నాగంపల్లి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపి ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రియాజ్ ఆధ్వర్యంలో ఇంతమంది తనకు మద్దతు తెలపడం ఆనందంగా ఉందని త్వరలోనే మీ అందరిని కలుసుకుంటానని మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ముఖ్యంగా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిన నాడే కుటుంబాలు బాగుపడతాయని దానికోసం పాటుపడతానన్నారు. ముస్లిం మైనార్టీ సోదరులు సోదరీమణులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

**I.A.No. 33/2024**
**O.S.No. 40/2005**

**నాగళ్ల వెంకటక్రిష్ణ** - పిటిషనర్
Vs
**నాగళ్ల రమణయ్య** (Died) వగైరా - రెస్పాండెంట్స్

To,
R6. **నాగళ్ల వెంకట రావు,** తండ్రి లేట్ **వెంకటశేషయ్య,**
R7. **నాగళ్ల రవి,** తండ్రి లేట్ **వెంకటశేషయ్య,**
R8. **నాగళ్ల విజయ,** తండ్రి లేట్ **వెంకటశేషయ్య,**
R9. **నాగళ్ల లక్ష్మీ కాంతమ్మ,** భర్త లేట్ **వెంకటశేషయ్య,**
R6 to R9 నివాసం చింతారెడ్డిపాళెం, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అను వారికి..

పైనంబరు పిటీషనులోని పై పిటీషనరు పై నంబరు దావాలో 12వ ప్రతివాది నుండి 27వ ప్రతివాదులుగా చేర్చమని పై నంబరు పిటీషను దాఖలు చేయగా సదరు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములున్న యెడల **తే 18-03-2024ది ఉదయం గం॥ 10.30 లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనేది. లేనియెడల మీ పరోక్ష మందు కేసు విచారించి తీర్మానింపబడునని తెలుసుకొనేది.

**వాయిదా : 18-03-2024**
**ఒంగోలు**
**తేది: 08-03-2024**

**ఇనకొల్లు వెంకటేశ్వర్లు**
**చక్కా బాలచెన్నయ్య**
పిటీషనరు తరపు అడ్వకేట్స్
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.

### మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

**I.A.No. 34/2024**
**O.S.No. 40/2005**

**నాగళ్ల వెంకటక్రిష్ణ** - పిటిషనర్
Vs
**నాగళ్ల రమణయ్య** (Died) వగైరా - రెస్పాండెంట్స్

To,
R6. **నాగళ్ల వెంకట రావు,** తండ్రి లేట్ **వెంకటశేషయ్య,**
R7. **నాగళ్ల రవి,** తండ్రి లేట్ **వెంకటశేషయ్య,**
R8. **నాగళ్ల విజయ,** తండ్రి లేట్ **వెంకటశేషయ్య,**
R9. **నాగళ్ల లక్ష్మీ కాంతమ్మ,** భర్త లేట్ **వెంకటశేషయ్య,**
R6 to R9 నివాసం చింతారెడ్డిపాళెం, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అను వారికి..

పైనంబరు పిటీషనులోని పై పిటీషనరు పై నంబరు దావాలో 12వ ప్రతివాది నుండి 27వ ప్రతివాదులుగా వరకు చేర్చమని పిటీషను దాఖలు చేయుచున్నందున పై నెంబరు దావాను Re Open చేయమని పై నెంబరు పిటిషను దాఖలు చేయగా సదరు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములున్నయెడల **తే 18-03-2024ది ఉదయం గం॥ 10.30 లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనేది. లేనియెడల మీ పరోక్ష మందు కేసు విచారించి తీర్మానింపబడునని తెలుసుకొనేది.

**వాయిదా : 18-03-2024**
**ఒంగోలు**
**తేది: 08-03-2024**

**ఇనకొల్లు వెంకటేశ్వర్లు**
**చక్కా బాలచెన్నయ్య**
పిటీషనరు తరపు అడ్వకేట్స్
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.



హస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

## బైక్‌ను ఢీకొన్న కారు

- ఇద్దరికి గాయాలు

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

వేగంగా వస్తున్న కారు రోడ్డుపై వెళ్తున్న మోటార్ బైక్‌ను ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన సోమవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్ఐ కె.తిరుపతయ్య తెలిపిన వివరాల మేరకు.. వరికుంటపాడుకు చెందిన బిరుదుగాల.. సుబ్బరాజు, కా.కె.హరి బైక్‌పై ఎస్‌సి కాలని నుంచి ఊర్లోకి వెళ్లేందుకు జాతీయ రహదారి ఎక్కి బైక్‌పై వెళుతుండగా ప్రకాశం జిల్లా పామూరు వైపు నుంచి దుత్తలూరు వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి బైకును ఢీకొంది. ఈ ఘటనలో సుబ్బరాజు, హరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఆత్మకూరు తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి-జలదంకి :** అన్నవరం గ్రామానికి చెందిన కొమరా మల్లికార్జున (48) వేప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గట్టుపల్లి చింతలపాలెం పొలిమేరలో ఉన్న పొలాల్లో ఈ సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఉదయం 11 గంటల సమయంలో పొలానికి వెళ్లిన మల్లికార్జున మృతి చెందాడనే విషయం అన్నవరం గ్రామంలో దావానలంలా వ్యాపించింది. సమాచారం తెలుసుకున్న జలదంకి ఎస్ఐ ఆదిలక్ష్మి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ విషయంలో అన్ని విధాల విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మల్లికార్జున మృతితో అన్నవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మంత్రి రోజాపై జనసేన మండిపాటు

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

పర్యాటక శాఖ మంత్రి రోజాపై సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన మండలంలోని కోడూరుపాడు బీచ్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజా నోరు అదుపులో పెట్టుకో మా అధినేత పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే సహించేది లేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యాటక రంగానికి సంబంధించి సముద్ర తీరం వెంబడి రెండు మండలాల్లో రెండు బీచ్‌లు ఉన్నాయని ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యాటకులు వస్తుంటారని, బీచ్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని విమర్శించారు. బీచ్ ఆనుకుని వేలాది మంది మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలు అవుతున్నా కనీసం బీచ్ కి వెళ్లే రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. అంతేకాకుండా రోజా పర్యాటక శాఖ మంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలలో మా జనసేన సత్తా నగరి నియోజకవర్గంలో నీకు డిపాజిట్లు కూడా రాకుండా ఓడించి తీరుతామన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని, శ్రీహరి, జయసుధ, రహీం, అక్బర్, మస్తాన్, కాళిరెడ్డి సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 'రంజాన్' ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి

**ప్రజాశక్తి-నెల్లూరు లీగల్**

ముస్లిం సోదరులకు రంజాన్ పండగ అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే ముస్లిం సోదరులకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు,ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశంతో సాగుతుంది.ముస్లిం సోదరులు ఈ నెలలో ఎక్కువ సమయం మసీదులలోనే సాముహిక ప్రార్థనలు, ఖురాన్ పఠనం చేస్తుంటారు. నగరపాలక సంస్థ తరపున మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి.ముఖ్యంగా మస్జిద్ చుట్టుపక్కల పారిశుధ్య నిర్వహణ ద్వారా పరిశుభ్రమైన పరిసరాలు కల్పించాలి. రెగ్యులర్‌గా పారిశుధ్య సిబ్బంది మసీదుల వద్ద కేటాయించాలి. బ్లీచింగ్ సున్నం చల్లించాలి. దోమ, తదితర వ్యర్థాలను ప్రతిరోజు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి మసీదులకు వెళ్లే అన్ని రూమారులకు అవసరమైన ప్రాంతాలలో మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. అవసరమైన చోట షామియానాలు వేయాలి, ఏమైనా చిన్న చిన్న పనులు అనగా డ్రైనేజ్ పనులు, లెవెలింగ్ పనులు మొదలైనవి ఉంటే నిర్వహించాలి. ముస్లిములు ఎక్కువగా నివాసముండే ప్రాంతాలలో రెగ్యులర్‌గా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి. తాగునీటి సరఫరా ఆటంకం కలగకుండా సరఫరా అయ్యే విధంగా చూసుకోవాలి మసీదులకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలని, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షలో భాగంగా తెల్లవారే నాలుగు గంటలకు లేచి ఉపవాసం, నమాజ్‌కు ఏర్పాట్లు చేసుకుంటారు. వీధి విద్యుత్ దీపాలు అన్నీ వెలిగే విధంగా ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే నిర్వహించాలి. మసీదు కమిటీ సభ్యుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లు చేయాలని కోరారు.

## పొగాకు బేళ్లు కొనుగోలు

**ప్రజాశక్తి-మర్రిపాడు :** మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 294పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా, వాటిలో 288పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. అధిక బరువుతో ఉన్న 6 పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట, కనిష్ట ధరలు రూ.230, సగటు ధర రూ.230నమోదు కాగా, వేలంలో 12మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

## ఏపి పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శిగా 'గోపిరెడ్డి'

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**



ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఛాంబర్‌ రాష్ట్ర కార్యదర్శిగా గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు తిరుపతిలో సోమవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఏపీ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ నుంచి వెంకటేష్ యాదవ్ నియామకం పత్రాన్ని అందుకున్నారు. ఏపీ పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన వెంకటేష్ యాదవ్ మండలంలోని విలబానపల్లి గ్రామానికి చెందిన వారు. వెంకటేష్ యాదవ్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇస్కపాలెం సర్పంచ్ ఇంగిలాల వెంకట చైతన్యకుమార్, సన్నిహితులు, స్నేహితులు అభినందించారు. మరెన్నో అత్యున్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

## స్పందనకు నాలుగు అర్జీలు

**ప్రజాశక్తి-అనంతసాగరం :** మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు సమస్యలపై నాలుగు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, ఆర్ఐ రమేష్, తదితరులున్నారు.

## తప్పుడు కేసులు పెడతామంటూ బెదిరింపులు

- బాధితుల గగ్గోలు

**ప్రజాశక్తి నెల్లూరు :** అనధికారికంగా చీటీలు వేయడం, చీటీలు పాడుకున్న వారి నుంచి ప్రాంసరీ నోట్లు, చెక్కులు తీసుకోవడం, చీటీ పాట పూర్తయిన తర్వాత తాము ఇచ్చిన ప్రామిసరీ నోట్లు చెక్కులు ఇవ్వాలని అడిగిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నమోదు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ కొందరు బాధితులు నగర డిఎస్పి ఎదుట తమ బాధను వెలిబుచ్చారు. సోమవారం నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు స్పందన కార్యక్రమానికి హాజరై ఎస్ నగర్ ప్రాంతవాసులు నగర డిఎస్పీ శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ బుజ్జి ఐదుగురు వ్యక్తులు తమ కుటుంబ సభ్యులు, మరి కొందరికి బాధితులు మాట్లాడుతూ బందారు వజ్రవతమ్మ, బందారు సుజాత, ఆమె భర్త నీలిమేఘం మోహన్‌కుమార్ నుంచి తమకు జరిగిన నష్టాన్ని డిఎస్‌పికి వివరించారు.

# పడుగుపాడు సొసైటీ ఎంపిక

**ప్రజాశక్తి-కోవూరు**

కేంద్ర ప్రభుత్వం సహకార సొసైటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలనే దిశగా అడుగులు వేసిందని, దీంతో పాటు సహకార శాఖకు సంబంధించి ఓప్రత్యేక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కావలి డిప్యూటీరిజిస్ట్రార్ కె.యలమందారావు అన్నారు. కోవూరులోని శాంతినగరోలోని పడుగుపాడు సహకార పరపతి సంఘాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సొసైటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలనే దిశగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రెండు సొసైటీలను తొలి దశలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక చేసిన ఈ సొసైటీలకు పూర్తిస్థాయిలో కంప్యూటీకరణ, ఆన్లైన్ సేవలు పూర్తిగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని సహకార సొసైటీలు మరింత ఆర్థికాభివద్ధిని పెంపొందించేందుకు గానూ వారి ఆధ్వర్యంలో జనరిక్ మందుల షాపులు కామన్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేసి వీటి ద్వారా కనీసం ఒక శతం వడ్డీ సొసైటీలకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా సొసైటీ పరిధిలో ఇటీవల కాలంలో నిర్మాణం చేపట్టిన గోదాములను సివిల్ సప్లయిస్ శాఖకు గానీ, ఎఫ్పీఐకు గానీ అద్దెకు ఇచ్చేలా ప్రణాళికలు కూడా రూపొందించామన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని సహకార సొసైటీలలో కంప్యూటీకరణ కార్యక్రమం జరుగుతుందని, దీనిని మరింత వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పడుగుపాడు సహకార సొసైటీ రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. అదేవిధంగా బంగారు ఆభరణాలపై ఇప్పటివరకు 5 కోట్లపైగా రుణాలు కూడా అందించామన్నారు. రానున్న రోజుల్లో సొసైటీల్లో ఆన్లైన్ సేవలు మరింత వేగవంతం కానున్నాయన్నారు. దీని ద్వారా రైతులే తమ సొసైటీకి సంబంధించిన వివిధ కార్యక్రమాలను, విషయాలను ఫోన్ ద్వారా తెలుసుకునే సౌకర్యం కూడా రానుందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ఈ సొసైటీకి త్వరలో హార్డ్వేర్, కంప్యూటర్లు రానున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన సొసైటీల్లో ఏర్పాటు చేసి లాకర్ రూమును కూడా నిశిత పరిశీలన చేపట్టారు. కార్యక్రమంలో ఎస్డీఎల్సీవోలు ఎంవీ సుభాషిణి, కేవీ రమణయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నిర్మల. సీనియర్ ఇన్‌స్పెక్టర్లు రమేష్. సుబ్రహ్మణ్యం, ఆమోస్, సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు**

జగనన్నకు చెబుదాంలో (స్పందన) వచ్చే అర్జీలను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాంలో కలెక్టర్ ఎం. హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్ఒ లవన్న, జెడ్‌పి సిఇఒ కన్నమ నాయుడు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసి త్వరితగతిన అర్జీదారుడు సంతప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుతున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపిఒ సుస్మిత, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టరు ఎం.పెంచలయ్య, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు,జిల్లా లాండ్ సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, మెప్మా పీడీ రవీంద్ర, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ సిద్దా నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్





కుట్టు మిషన్లు పంపిణీ సభ్యులు

# కుట్టు మిషన్లు పంపిణీ

**ప్రజాశక్తి-కావలి**

శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధిలో మహిళా లోకానికి అండగా నిలవడం లో ప్రతి సేవా సంస్థ చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి డివిజన్ పంచాయతీ అధికారి రాధా మాధవి పేర్కొన్నారు. చేతనా ఫౌండేషన్ సహకారంతో శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కుట్టుమిషన్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజనల్ పంచాయతీ అధికారి రాధా మాధవి మహిళాభ్యుదయానికి సేవాసంస్థలు ఇచ్చే సహకారంతో సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాక ఉచితంగా మిషన్లు ఇవ్వడం కూడా అభినందనీయమని కొనియాడారు. మహిళా ఉద్యమ నేత, ఉమెన్ ఫోర్స్ వ్యవస్థాపకురాలు చాకలకొండ శారద మాట్లాడుతూ ఇలాంటి సేవలు బహు అరుదుగా ఉంటాయని, కావలి పట్టణంలో పొన్నగంటి మాధవికే ఇలాంటి ఘనత దక్కుతుందన్నారు. మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాధవి సేవలు మరింత విస్తృతం కావాలని కోరారు. చేతన సంస్థ ప్రతినిధి షేక్ రషీద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 15మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. శ్రీ సాయి ట్రస్ట్ మాధవి మాట్లాడుతూ చేతన సంస్థ సహకారంతో తాము ఇప్పటికి మూడుసార్లు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశామని, ఆ సంస్థ నేతృత్వంలో వెనిగళ రవికుమార్ సౌజన్యంతో మూడవ సారి ఈ అవకాశం లభించిందని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి రవికుమార్, శ్రీ సాయి ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'కెజెబివి'లో ప్రవేశానికి దరఖాస్తులు

**ప్రజాశక్తి-మర్రిపాడు**

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ అకౌంట్స్ అండ్ టాక్సేషన్ గ్రూప్‌లో మొదటి సంవత్సరం కోర్సులో 40 సీట్లు ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవచ్చుని ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి సూచించారు. అనాథ, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్, పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను మార్చి 3వ తేదీ నుండి ఏప్రిల్ 11వరకు https://apkgbv.apcfss.in వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చున్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణింపబడతాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థినులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం పంపబడుతుంది. పనిచేస్తున్న మొబైల్ నెంబరును దరఖాస్తులో పొందుపరచాలన్నారు. అలానే సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని తెలిపారు. ఏమైనా సమస్యలు, సందేహాలు ఉంటే సమీప కెజిబివి ప్రిన్సిపాల్ 9000850953 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# శబ్ధ కాలుష్యాన్ని నివారించాలి

**ప్రజాశక్తి-కావలి**

కావలి నియోజకవర్గాన్ని శబ్ధ కాలుష్యం నుండి కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కావలి పట్టణమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలలో కూడా ఎన్నికలు రాకముందే వేకువజాము నుండి పెద్దపెద్ద శబ్ధాలతో మైక్‌లు పెట్టి పోయే బాటసారులకు గుండెదడ తెప్పిస్తున్నారని తెలిపారు. గుండెజబ్బు ఉన్న వారు శబ్ధాలకు పడిపోతున్నారని తెలిపారు. అనేక మంది జబ్బుల బారిన పడుతున్నారని తెలిపారు. అయినా ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకముందే పోలీస్‌వారు విచ్చల విడిగా మైక్ పర్మిషన్‌లు ఇస్తున్నారని తెలిపారు. మైక్ పర్మిషన్‌లు ఇచ్చి కొత్తకొత్త రోగాలు తెప్పిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచారం నిమిత్తం కొన్ని వాహనాలకు మాత్రమే పర్మిషన్‌లు ఉంటాయన్నారు. ఏ రోజు అయినా గ్రామీణ ప్రాంతాల నుండి కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి అన్న క్యాంటీన్ వంటి సదుపాయాలు కల్పించ లేదన్నారు. కరోనా వచ్చిననాటి నుండి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వాలు బియ్యం కూడా ఇవ్వలేదని తెలిపారు. రాజకీయ నాయకులు ఇప్పుడు మైక్‌లు పెట్టి కొత్తకొత్త రోగాలపాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచి పనులు చేసే వారు శాంతియుతంగా పేద ప్రజలు ఆపదలో ఉంటే వారిని ఆదుకొనే విధంగా ఉండాలని తెలిపారు. అన్న క్యాంటీన్ పెట్టి భోజనం ఏర్పాటు చేసి సేవ చేయాలని తెలిపారు. శబ్ధాలు కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని స్పందనలో వివరించామని తెలిపారు. ఇతర రాష్ట్రాలలో మైక్ శబ్ధం వినపడితే ఏ మతానికి సంబంధించినది అయినా రూ.50వేలు ఫైన్ వేస్తున్నారని తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో కూడా ఏమతానికి సంబంధించినా ప్రచారం కూడా నిషేదించారని తెలిపారు. ఫ్లెక్సీలు, శబ్ధాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయ రత్నం, ముక్కు మోహన్ రావు, జెడ్డా వాసు, ఎస్‌కె ఖాదర్ భాషా, ఎస్‌కె జాఫర్ పాల్గొన్నారు.




ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ మల్లి

# 'బొల్లినేని'కి శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-కలిగిరి**

ఉదయగిరి అభివృద్ధి ప్రదాత మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు నెల్లూరులోని అతిథి గ్రౌండ్ హోటల్లో సోమవారం ఉదయగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మీ రాజకీయ అనుభవాన్ని జోడించి తనను గెలిపించాలని కాకర్ల సురేష్ కోరారు. నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం బొల్లినేని వెంకటరామారావు ఆధ్వర్యంలో నిర్వహించగా, నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన మండల కన్వీనర్ లు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావుకు జాతీయస్థాయిలో పదవి రావడంపై నాయకుల్లో ఆనందం వెల్లువెరిసింది. నాయకులందరూ బొల్లినేని వెంకట రామారావు గారికి శుభాకాంక్షలు తెలియజేసి బొకేలు అందజేశారు. గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ సీమకుర్తి రవీంద్రబాబు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దంతులూరు వెంకటేశ్వరరావు, యారం కృష్ణయ్య, కొండాపురం మండల కన్వీనర్ ఓంకారం, ఉదయగిరి కన్వీనర్ బయన్న, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, కోడూరు నాగిరెడ్డి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, అభిమానులు తదితరులున్నారు.





## బీద రవిచంద్రతో వి.పి.ఆర్. భేటీ

**ప్రజాశక్తి-నెల్లూరు**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్‌సి బీద రవిచంద్రతో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాగుంట లేఅవుట్‌లోని బీద రవిచంద్ర నివాసానికి చేరుకున్న వి.పి.ఆర్.ను బీద రవిచంద్ర శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. అనంతరం భేటీ అయి పలుఅంశాలపై వారు చర్చించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## వేమిరెడ్డిని కలిసిన ముస్లిం సోదరులు

**ప్రజాశక్తి-అనంతసాగరం**

నెల్లూరు టిడిపి పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సోమశిల ముస్లిం కాలనీకి వాటర్ ప్లాంట్ మంజూరు చేసినందుకు టిడిపి ముస్లిం నాయకులు సయ్యద్ అబ్దుల్ రహమాన్, సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ (శోభ), రసూల్, బాదుల్లా, ధన్యవాదాలు తెలిపారు. సోమవారం నెల్లూరులో తెలుగుదేశం సీనియర్ నాయకులు బిజీవేముల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమశిల తెలుగుదేశం ముస్లిం నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సోమశిల టిడిపి ముస్లింనాయకులు ఘనంగా సన్మానించారు.



మందులు అందజేస్తున్న డాక్టర్లు

## రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**ప్రజాశక్తి-కావలి**

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద వెంగళరావునగర్ యు.హెచ్.సి., డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. యు.హెచ్.సి వైద్యులు డాక్టర్ రమ్య,డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మాతృ, శిశు మరణాలు నివారించవచ్చని, రక్త హీనతను అధిగమించాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, డాక్టర్ల సలహాలు పాటిస్తూ గర్భిణులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలన్నారు. తదుపరి డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పోలిక్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, దేవరపల్లి సుభాషిణి, సి.ఒ.ప్రసాద్, సూపర్‌వైజర్ సుగుణమ్మ, ఎ.ఎన్.ఎం.లు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

మండల కేంద్రమైన కనియంపాడు సమీపంలోని పిల్లాపేరువాగు నుంచి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో ప్రకాశం జిల్లా పామూరుకు తరలిస్తుండగా పోలీస్‌స్టేషన్ సమీపంలోని జాతీయ రహదారిపై ఎస్ఐ కె.తిరుపతయ్య పట్టుకున్నారు. వారి వద్ద ఎటువంటి అనుమతులు లేకపోవడంతో మూడు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వైసిపిలో చేరికలు

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన యువకులు సోమవారం ర్యాలీతో హోరెత్తిస్తూ వచ్చి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో వీరిలో కొందరు తెలుగుదేశం జనసేన మద్దతుదారులు కాగా ముఖ్య మంత్రి జగనన్న పాలనా తీరు తమను ఆకర్షించిందనీ, ఈ ఎన్నికల్లో ఎంఎల్‌ఎ హ్యాట్రిక్ సాధించేందుకు తమవంతు పనిచేస్తామంటూ ముందు కొచ్చారు. అల్తాఫ్, మున్నా, నాయబ్, కన్నా, మాభాషా ఆధ్వర్యంలో అశ్వాలతో తరలిరావడం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, పందిటి కామరాజు, షాహూల్, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు, పరసు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహావిష్కరణ

**ప్రజాశక్తి-కోవూరు**

జిల్లాలో తెలుగుగంగ ఏర్పాటు సోమశిల అభివృద్ధి వంటి వినూత్న పథకాల రూపశిల్పి, కీర్తిశేషులు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర ప్రజానీకానికి ఎంతో ఆరాధ్యుడని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కొనియాడారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ నలుబోలు శ్రీవాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ముఖ ద్వారాన్ని వీటితో పాటు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నలుబోలు వీర రాఘవరెడ్డి కాంస్య విగ్రహాలను ఎమ్మెల్యే తనయుడు నల్లపరెడ్డి రజిత్‌కుమారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కీర్తిశేషులు శ్రీనివాసులురెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో అనేక వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల వద్దకు పాలన వంటి వినూత్న కార్యక్రమకాలకు ఆయన అప్పట్లోనే రూపకల్పన చేశారన్నారు. అదేవిధంగా గతంలో సర్పంచ్‌గా పనిచేసిన కీర్తిశేషులు వీరరాఘవరెడ్డి గ్రామాభివృద్ధిలో తనదైన శైలిలో ముందుకు సాగారని, పేద ప్రజల గుండెల్లో ఈ మహనీయులు చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అటువంటి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మండల పార్టీ కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీవాణి దంపతులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,ఎంపీపీ టి.పార్వతి. వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాదొడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి. విజయసేనారెడ్డి, సర్పంచ్ లక్ష్మీకుమారి, తదితరులు ఉన్నారు.

## యాత్ర జయప్రదానికి పిలుపు

**ప్రజాశక్తి-సీతారామపురం**

మండలంలోని చిన్ననాగంపల్లి, పబ్బులేటిపల్లి, గుండుపల్లి, మారంరెడ్డిపల్లి పంచాయతీల్లో మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిర్వహించనున్న విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని జెడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3గంటల నుంచి చిన్ననాగంపల్లి నుంచి ప్రారంభమయ్యే మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్ర మారంరెడ్డిపల్లి పంచాయతీతో ముగుస్తుందన్నారు. కావున మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మేకపాటి రాజగోపాల్ రెడ్డి యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పరీక్ష సామగ్రి పంపిణీ

**ప్రజాశక్తి-కోవూరు**

పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని, ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే ఉంటాయని ఎంపీపీ టి. పార్వతి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు తమ సొంత నిధులు వెచ్చించి పరీక్షలకు సంబంధించిన సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఈ పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని. రానున్న పదవ తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ త రెండు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రిని ఎంపీపీ అందజేస్తున్నారని ఇందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.10లక్షల చెక్కు అందజేత

**ప్రజాశక్తి-నెల్లూరు :** ఇటీవల ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన తన పిఎ వెంకటేశ్వర్లు సతీమణికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.10లక్షల చెక్కును ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. రోడ్డు ప్రమాదం లో తన పిఎ వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇప్పటికే వైఎస్ఆర్ బీమా కింద మరో రూ.5లక్షలను కూడా అంద చేసి ఉన్నారు. ఇవికాకుండా అన్ని వైపుల నుంచి మరింత సహాయం అందించేందుకు చంద్రశేఖర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డికి వెంకటేశ్వర్లు సతీమణి కృతజ్ఞతలు తెలియజేశారు.



# కబడ్డీ పోటీల్లో నెల్లూరు జట్టుకు ప్రథమ స్థానం

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరులోని వైకెఆర్‌అండ్‌కె డిగ్రీ కళాశాల నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి క్రీడా ప్రాంగణంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల పురుషుల కబడ్డీ పోటీలు ఆదివారం అర్ధరాత్రి ముగిశాయి. ఫైనల్ పోటీలో నెల్లూరు, విజయనగరం జట్టు తలపడగా.. నెల్లూరు జట్టు విజయం కైవసం చేసుకుంది. దీంతో ప్రథమ స్థానాన్ని నెల్లూరు జట్టు. రెండవ స్థానాన్ని విజయనగరం జట్టు, మూడవ స్థానాన్ని చిత్తూరు జట్టు, నాల్గవ స్థానాన్ని కృష్ణా జట్టు కైవసం చేసుకున్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి విశేష సంఖ్యలో క్రీడాభిమానులు, మాజీ క్రీడాకారులు భారీ స్థాయిలో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పద్మజాబాల, మాజీ కార్యదర్శి వీర్ల అంకయ్య. ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రటరీ రాంబాబు. అడ్వయిజర్ కేపీ రావు, రెఫరీ బోర్డు చైర్మన్ కృష్ణమూర్తి, హైటెక్ జిమ్ అధినేత ప్రసాదులు వెండి షీల్డ్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లవకుమార్, ఉపాధ్యక్షుడు డేవిడ్ జాన్సన్, అసోసియేషన్ కార్యదర్శి జె. విజయానందం, తదితరులు ఉన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

**ప్రజాశక్తి-నెల్లూరు సిటీ :** టిడిపి ప్రభుత్వంలో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పనిచేశారని దీంతో చేసిన అభివృద్ధి ప్రజలు మర్చిపోలేదని కచ్చితంగా మేలు చేసిన నారాయణ ఓటు వేసి గెలిపించుకొని తీరుతామని ఏ గడప ఎక్కిన ఇదే మాట ప్రజల నుంచి వినిపిస్తుందని పేర్కొన్నారు. నెల్లూరు నగరం 40,42వ డివిజన్‌లో బాబుష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్‌లోని కోనేటి మిట్ట ఆంజనేయస్వామి టెంపుల్ , షాది మంజిల్ కోటమిట్ట, తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ.. ఇంటింటికెళ్లి.. వారిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ...వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని తెలియజేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే... ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పూర్తి చేసి...నెల్లూరు నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు.